పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



చెక్కు అందజేస్తున్న బొంగునూరి కిషోర్‌రెడ్డి

దుండిగల్: అర్హులైన ప్రతి ఒక్కరూ సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బొంగునూరు కిషోర్ రెడ్డి అన్నారు. దుండిగల్ మున్సిపల్ పరిధిలోని చర్చ్ గగిలాపూర్‌కు చెందిన జెబ్ ఫాతిమా భాను ఆరోగ్య పరిస్థితి సరిగా లేకపోవడంతో కుటుంబ సభ్యులు కిషోర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై స్పందించిన ఆయన సీఎం రిలీఫ్ ఫండ్ కింద నిధులు మంజూరు చేయించి ఆదివారం బాధిత కుటుంబానికి అందజేశారు.

బోనం సమర్పించి.. మొక్కులు చెల్లించి



బోనాలు సమర్పిస్తున్న మహిళలు

నిజాంపేట్: మున్సిపల్ కార్పొరేషన్ 30వ డివిజన్‌లోని చెర్ల ఎల్లమ్మ అమ్మవారి బోనాల ఉత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. స్థానిక శ్రీ చైతన్య కళాశాల నాన్ టీచింగ్ ఉద్యోగులు ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా అమ్మవారికి బోనాలు సమర్పించి తమ మొక్కులు చెల్లించారు. కార్యక్రమంలో బోధనేతర సిబ్బంది ఇన్‌చార్జి రాయపల్లి రాజేశ్వర్‌రెడ్డి, కళాశాల ఏజీఎం హరిబాబు, డీన్.బాలకృష్ణ, ప్రిన్సిపాల్ నర్సింగరావు, కళాశాల సిబ్బంది, జర్నలిస్ట్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

నిరాశ్రయులకు భోజనం అందజేత



నిజాంపేట్: బైరన్ ఖిన్ చెరువు పొంగటం వల్ల వరద ప్రభావంతో దాని ఒడ్డున నివసిస్తున్న గిరిజన కుటుంబాల ఇళ్లల్లోకి నీరు చేరి నిరాశ్రయులయ్యారు. నిరాశ్రయులైనవారు బాచుపల్లిలో పునరావాస కేంద్రంలో ఉన్నారని తెలుసుకున్న కారుణ్య వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు దాసి నాగరాజు సొసైటీ ద్వారా ప్రతిరోజు రాత్రి భోజనం ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నారు. అందులో భాగంగా ఆదివారం వారికి భోజనం పంపిణీ చేసి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో రచ్చ చక్రధర్, బాబు చౌదరి, కారుణ్య వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు కమలాకర్, హసన్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

లీకేజీలతో గోదావరి జలాలు వృథా



దుండిగల్: దుండిగల్ మున్సిపల్ పరిధి భౌరంపేట్ కమాన్ నుంచి గ్రామానికి వెళ్లే దారిలో ఉన్న గోదావరి జలాల ఎయిర్‌వాల్వ్‌కు లీకేజీ అయ్యింది. దీంతో ఆదివారం పెద్ద ఎత్తున తాగునీరు వృథాగా పోయింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు తాగునీరు వృథా కొనసాగినా సంబంధిత అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు.

‘మరుగు’నపడిపాయె..

- కనుమరుగవుతున్న టాయిలెట్లు
- రూ.కోట్ల ప్రజాధనం వృథా
- గత ప్రభుత్వం హయాంలో ఏర్పాటు
- డంపిగ్ యార్డ్‌కు తరలిస్తున్నట్లు సమాచారం
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు



మైసమ్మనగర్‌లో తొలగించిన టాయిలెట్

జగద్గిరిగుట్ట: స్వచ్ఛ భారత్‌లో భాగంగా గత ప్రభుత్వం 2021లో జీహెచ్ఎంసీ పరిధిలో పలు ప్రాంతాల్లో టాయిలెట్లను ప్రారంభించారు. గాజులరామారం సర్కిల్‌లో ఉన్న నాలుగు డివిజన్లకు 86 లొకేషన్లలో జగద్గిరిగుట్ట డివిజన్‌లో 9, చింతల్ డివిజన్‌లో 12, గాజులరామారం డివిజన్‌లో 34, సూరారం డివిజన్‌లో 31 చోట్ల టాయిలెట్లను నిర్మించారు.

రూ.కోట్లు వెచ్చించి.. నిర్వహణ గాలికి..

ఒక్కోదానికి రూ.2.7 లక్షలు, బయో టాయిలెట్స్‌కు రూ.1.70 లక్షలు వెచ్చించి ఈ కార్యక్రమం మొదలు పెట్టారు. వీటి నిర్వహణ బాధ్యతలకు నెలకు రూ.8,500/- చొప్పున కేటాయించారు. మొదట్లో ఈ నిర్వహణ సంవత్సరం కూడా చేయలేదు. ఆ తర్వాత పట్టించుకొనే వారే కరువయ్యారు.



ఎస్‌సీటీపీ ప్లాంట్ వద్ద తొలగించిన టాయిలెట్

ప్రాంతం ఎంపిక తప్పిదం..

అధికారులు హడావుడిగా ప్రాంతాల లిస్టును అధికారులకు పంపడంలో తొందరపాటు కూడా ఓ కారణంగా చెప్పవచ్చు. ఎంపిక చేసిన చోట్ల స్థానికుల నుంచి అభ్యంతరం రావడంతో ఏమీ చేయలేక కాలనీలకు దూరంగా ఏర్పాటు చేశారు. నిర్వహణ లోపంతో పాటు ఎవరూ పట్టించుకోకపోవడంతో అందులోని సామాగ్రిని చోరీ చేయడం మొదలు పెట్టారు.

టాయిలెట్లు ఏవి..?

జగద్గిరిగుట్టలో మొత్తం తొమ్మిది అమర్చారు. వాటర్ వర్క్స్ కార్యాలయం సమీపంలో, వార్డ్ ఆఫీస్ దగ్గర, వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో, శ్రీనివాస్‌నగర్ హిందూ, ముస్లిం గ్రేవ్‌యార్డ్‌లలో, బీరప్పనగర్‌లో, సోమయ్యనగర్‌లో, రాంకీ ఎస్‌సీటీపీ ప్లాంట్ వద్ద, సంజయ్‌పురి కాలనీలలో అమర్చారు. ఇందులో ప్రస్తుతం ఏ ఒక్కటీ పనిచేయడం లేదు. వార్డ్ ఆఫీస్ సమీపంలో ఉండే మైల్డ్ స్టీల్ టాయిలెట్‌ను తొలగించి అక్కడ ఇందిరా మహిళా శక్తి కాంటీన్ ప్రారంభించారు. అలాగే ఎస్‌సీటీపీ ప్లాంట్, మైసమ్మ నగర్‌లలో ఉండే మైల్డ్ స్టీల్ టాయిలెట్లు మాయమయ్యాయి. ఇక మిగతా బయో టాయిలెట్లు ఉన్నా లేనట్లే.. ఒక జగద్గిరిగుట్ట డివిజన్‌లోని తొమ్మిది టాయిలెట్ల పరిస్థితి ఇలా ఉంటే మిగతా ప్రాంతాల్లోని వాటి దుస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ నిర్లక్ష్యంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



వార్డు కార్యాలయ సమీపంలో టాయిలెట్ తొలగించిన స్థలంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్

ప్రాథమిక సహకార సంఘం సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న బ్యాంక్ చైర్మన్ నరేందర్ రాజు

సుభాష్‌నగర్: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం దూలపల్లి 68వ సర్వసభ్య సమావేశం ఆదివారం జరిగింది. సమావేశంలో 2024-25 సంవత్సర వార్షిక నివేదికను సభ్యులకు అందజేయడంతో పాటు పీఏసీఎస్ సీఈవో తీగల కృష్ణ సంఘం యొక్క లావాదేవీలు జమలు, చెల్లింపులు, ఆదాయ, వ్యయాలు చదివి సభ్యులకు వినిపించారు. 2024- 25సంవత్సరం గాను 1,25,50,723 రూపాయల నికర ఆదాయం వచ్చిందన్నారు. వార్షిక నివేదికను ఏకగ్రీవంగా ఆమోదించారు. సభ్యులకు బ్యాగులు అందజేశారు. సమావేశంలో బ్యాంక్ చైర్మన్ నరేందర్‌రాజు, డైరెక్టర్లు చింతల మధుసూదన్, పెద్దనోళ్ల మల్లేశ్, గుర్రాల కృష్ణ, దప్పు నరేందర్, సగిడి సావిత్రి, సత్యనారాయణ, శ్రీనివాస్, మధుసూదన్, నాగమణి, మదన్ రావు, సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విజయదశమి ఉత్సవాలు



కార్యక్రమానికి హాజరైన సభ్యులు

నిజాంపేట్: ప్రగతినగర్ ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టాభి రామాంజనేయ దేవస్థానంలో విజయదశమి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో భాగంగా మహిళలు లలితా సహస్రనామం పారాయణం గావించారు. అనంతరం అమ్మవారి పూజ, ఆయుధ పూజలు నిర్వహించి ప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ సామాజిక సమరసత సంయోజక్, అఖిలభారత కళావిభాగం కన్వీనర్ అప్పాల ప్రసాద్‌జీ, డా.మేజర్ నిఖిలేశ్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. దేశం ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో ప్రపంచంలోనే సర్వోన్నతంగా ఎదిగిన నాడు ఆర్ఎస్ఎస్ లక్ష్యం పూర్తవుతుందన్నారు. సంఘ స్వయం సేవకులు దేశం కోసం నిస్వార్థంగా పని చేయాలని సూచించారు. కుటుంబ వ్యవస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో సంఘం గణవేషధారి స్వయం సేవకులతో పాటు పుర ప్రముఖులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నెహ్రూనగర్ అధ్యక్షుడిగా సయ్యద్ సుల్తాన్

రంగారెడ్డినగర్: నెహ్రూనగర్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడిగా సయ్యద్ సుల్తాన్ ఎన్నికయ్యారు. ఆదివారం జరిగిన ఎన్నికల్లో 245 ఓట్లు పోలు కాగా సుల్తాన్‌కు 142 ఓట్లు సమీప ప్రత్యర్థి షేక్ షకీల్‌కు 103 ఓట్లు పడ్డాయి. దీంతో సుల్తాన్ 39 ఓట్ల మెజార్టీతో బస్తీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు. బస్తీ ప్రజల సహకారంతో స్థానిక అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

రేబిస్ ఉచిత వ్యాక్సినేషన్



వ్యాక్సినేషన్‌లో పాల్గొన్న అమలా అక్కినేని, కమిషనర్ సాబేర్ అలీ



అవగాహన ర్యాలీ

నిజాంపేట్: వరల్డ్ రేబిస్ డే సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో బ్లూ క్రాస్ ఆఫ్ హైదరాబాద్, మిషన్ రేబిస్ సంస్థల సహకారంతో ఆదివారం కార్యక్రమం నిర్వహించారు. వీధి కుక్కలకు, పెంపుడు కుక్కలకు ఉచితంగా రేబిస్ నిరోధక టీకాలు వేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బ్లూ క్రాస్ ఆఫ్ హైదరాబాద్ ఫౌండర్ అండ్ చైర్‌పర్సన్ అమలా అక్కినేని, నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్ సాబేర్ అలీ హాజరయ్యారు. ఈ సందర్భంగా అమల అక్కినేని మాట్లాడుతూ.. వ్యాధిని అరికట్టడానికి ఒకే మార్గం వ్యాక్సిన్ వేయడమే అని, వీధి కుక్కలకు నియంత్రణ చికిత్సలు చేసి, వాటిని తిరిగి వాటి ప్రదేశాల్లో వదలిపెట్టడం ద్వారా కమ్యూనిటీలకు రక్షణ లభిస్తుందన్నారు. కమిషనర్ అలీ మాట్లాడుతూ.. స్వచ్ఛంద సంస్థలతో పాటు ప్రజల సహకారం అవసరమని, సమిష్టిగా కృషి చేసి వీధి కుక్కలకు సంతాన నిరోధక చికిత్సలు, యాంటీ రేబిస్ టీకాలు వేయించడం ద్వారా ప్రజలకు రక్షణ లభించడంతో పాటు వీధి కుక్కల సంతానం కూడా నియంత్రణలోకి వస్తుందన్నారు. కార్యక్రమంలో మిషన్ రేబిస్ నుండి రింకిల్ బ్లమిటా లోబో, ఎస్ఎంసీ మేనేజర్ శ్యాంసుదర్, శానిటేషన్ అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల వాలంటీర్లు పాల్గొన్నారు.

అభివృద్ధిలో భాగస్వాములవ్వాలి

కుత్బుల్లాపూర్: కాలనీ అసోసియేషన్ సభ్యులు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. చింతల్ వెల్ఫేర్ నూతన అసోసియేషన్ సభ్యులు అధ్యక్షుడు రాధాకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం షాపూర్‌నగర్‌లోని ఆయన నివాసంలో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా నూతన కమిటీకి అభినందనలు తెలిపి శ్రీశైలంగౌడ్ మాట్లాడారు. స్థానిక సమస్యలపై దృష్టి సారించి కాలనీ ప్రజల మన్ననలు పొందాలని, కాలనీ అభివృద్ధి విషయంలో ఏ విధమైన సహాయం చేయడానికైనా తాను సిద్ధమన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, కోశాధికారి సత్తయ్యగౌడ్, వైస్ ప్రెసిడెంట్ బాల్‌రెడ్డి, కమిటీ సభ్యులు బాలకృష్ణారెడ్డి, శ్రీరామ్ మూర్తి, శ్రీకాంత్ రెడ్డి, రాఘవేందర్ గౌడ్, పరమేష్, పురుషోత్తం రెడ్డి, దేవేందర్ రెడ్డి, రాజ్ కుమార్, సదానంద్, బండి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఘనంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది విజయదశమి ఉత్సవం



సాక్షి, సిటీబ్యూరో: కూకట్‌పల్లి పరిధి రాంనరేష్ నగర్ కాలనీలోని కమ్యూనిటీ హాల్లో ఆదివారం ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శతాబ్ది విజయదశమి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన హోలిస్టిక్ హాస్పిటల్స్ చైర్మన్ డా. వీఎస్ రామచంద్ర మాట్లాడుతూ హిందువులందరూ ఐక్యంగా ఉండి సాధారణ పౌర నియమాలను పాటించాలని కోరారు. ప్రజలందరికీ విజయ దశమి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యవక్తగా వచ్చిన డాక్టర్ మంచూరి అమర్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ 1925లో ఆవిష్కృతమైనన ఆర్ఎస్ఎస్ ఇప్పుడు దేశంలోని లక్ష గ్రామాలకు చేరిందని చెప్పారు. పౌరనియమాలు పాటిస్తూ..కుటుంబ విలువలు పెంపొందిస్తూ ఆర్ఎస్ఎస్ సమాజంలో ఉత్తమ పాత్ర పోషిస్తోందని చెప్పారు. ఈ ఉత్సవంలో 120 మంది 'గణేష్ ధారులు' పాల్గొన్నారు. 150 మంది మాతృమూర్తుల ఆధ్వర్యంలో శ్రీ లలితా సహస్రనామ పారాయణ జరిగింది. కాలనీ సొసైటీ అధ్యక్షుడు నక్కా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు చాట్ల రవి, ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శరన్నవరాత్రోత్సవం.. భక్తుల సంబురం

నియోజకవర్గ వ్యాప్తంగా దేవీ శరన్నవ రాత్రోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఆదివారం పలు అమ్మవార్ల ఆలయాలు, దుర్గామాత మండపాల్లో విశేష పూజలు జరిగాయి. అమ్మవార్లు మహాచండిగా, గాయత్రీదేవిగా, శ్రీస్కంధమాతగా, శ్రీఅన్నపూర్ణగా భక్తులకు దర్శనమిచ్చారు. పలు ఆలయాల్లో మహాచండీ హోమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

– రంగారెడ్డినగర్



నిజాంపేట్ శ్రీదుర్గామాత ఆలయంలో జరిగిన హోమంలో పాల్గొన్న భక్తులు



జగద్గిరిగుట్ట నాగసాయి మందిరంలో గాయత్రీదేవిగా అమ్మవారు



శ్రీమాత యోగ అన్నపూర్ణేశ్వరి ఆలయంలో మహాచండీగా అమ్మవారు



మహాచండీగా గాజులరామారం చిత్తారమ్మ



శ్రీస్కంధ మాత అలంకరణలో పేట్‌బషీరాబాద్ కట్టమైసమ్మ అమ్మవారు



కొంపల్లిలో దుర్గామాత పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద్



రంగారెడ్డినగర్‌లో .. మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్



పద్మానగర్‌లోని కల్యాణ తిరుపతి దేవస్థానంలో చండీ హోమంలో పాల్గొన్న భక్తులు



కుత్బుల్లాపూర్‌లో అన్నదానాన్ని ప్రారంభిస్తున్న కేఎం ప్రతాప్

భగత్‌సింగ్ స్ఫూర్తితో ముందుకెళ్లాలి

ఘనంగా భగత్‌సింగ్ జయంతి

కుత్బుల్లాపూర్: బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు వదిలిన భగత్‌సింగ్ స్ఫూర్తిని కొనసాగించాలని పలువురు పిలుపునిచ్చారు. ఆదివారం జయంతి సందర్భంగా విగ్రహాలు, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన సేవలను, పోరాట పటిమను నేతలు వివరించారు. వివిధ రాజకీయ పార్టీలు, విద్యార్థి, యువజన సంఘాలు ర్యాలీలు నిర్వహించారు.



దుండిగల్‌లో భగత్‌సింగ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



షాపూర్‌నగర్‌లో డీవైఎఫ్ఐ నాయకుల ర్యాలీ



జగద్గిరిగుట్ట బస్టాప్ వద్ద .. ఏఐవైఎఫ్ సభ్యులు



భగత్‌సింగ్‌కు నివాళులర్పిస్తున్న సీపీఐ నేతలు

కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

నిజాంపేట్: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు కొనసాగుతున్నాయి. ఆదివారం దుండిగల్ మున్సిపాలిటీ భౌరంపేట్ (జున్నురమ్) బీఆర్ఎస్ 19 వార్డ్ ప్రెసిడెంట్ సోమరాజు, బీజేపీ నుంచి సుమారు 100 మంది కార్యకర్తలు ఎస్సీ సెల్ కన్వీనర్ సాల్మన్ రాజు, బాలరాజ్, కమలమ్మ, వెంకటేష్, రాజుల ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పీ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేస్తూ వస్తుందన్నారు. కార్యక్రమంలో బహదూర్‌పల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, సీనియర్ నాయకులు సంజీవరెడ్డి, 126 డివిజన్ అధ్యక్షులు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

దుండిగల్: స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా ఆదివారం బీజేపీ మున్సిపాలిటీ శాఖ ఆధ్వర్యంలో సిటీ న్యూరో సెంటర్ హాస్పిటల్ సౌజన్యంతో హెల్త్ క్యాంపు నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని హెల్త్ క్యాంపును ప్రారంభిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాని జన్మదినం నుంచి మొదలైన సేవా కార్యక్రమాలను అక్టోబరు 2 గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి వరకు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు పీసరి కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి విగ్నేశ్వర్ చారి, మాజీ ఎంపీటీసీ జంగారెడ్డి, సీనియర్ నాయకులు గోనె మల్లారెడ్డి, నల్ల రామచంద్రారెడ్డి, దమ్మగారి ప్రభాకర్ రెడ్డి, సీతారాంరెడ్డి, ఎస్ రోజా, మాలోత్ వెంకటేష్ నాయక్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.



శిబిరంలో పాల్గొన్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి తదితరులు